


# ఓటమన్నది ఎరుగకుండా..

- ఐపీఎల్2025లో ఢిల్లీ క్యాపిటల్స్ హవా
- వరుసగా నాలుగో విజయం నమోదు
- బెంగళూరును ఓడించిన కేఎల్ రాహుల్
- 53 బంతుల్లో 93 పరుగులు

..మిగతా 4 లో

## పూలే ఒక దిక్సూచి



దేశంలో మహాత్ముడు అని అనగానే గాంధీ గుర్తుకు వస్తాడు. కానీ అంతకంటే ముందు మహాత్ముడు ఉన్నారు. ఆయన ఎవరో కాదు మహాత్మా జ్యోతిబా పూలే.

..మిగతా 4 లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 11.04.2025 | 24 క్యారెట్లు 84,215.00 | కిలో వెండి 1,07,656.00 | 36 °C | సంపుటి:3 | సంచిక:170

www.vishalabharati.com


# ఆ 400 ఎకరాలు ప్రభుత్వానిదే

## హెచ్‌సీయూకు సంబంధం లేదు

- అదంతా అటవీయేతర ప్రాంతమే
- సుప్రీంకోర్టు కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక
- కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన కమిటీ
- చెట్లు నరికేశారు.. వాల్టా చట్టాన్ని అనుసరించారా?
- అధికారులను ప్రశ్నించిన కమిటీ సభ్యులు
- సుబాబుల్ చెట్లే తొలగించామన్న అధికారులు
- సీఎస్, డీజీపీ తదితర అధికారులతో సమావేశం



*వివాదం రేపిన కంచ గచ్చిబౌలిలోని భూములను సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సాధికారక కమిటీ పరిశీలించింది. కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్, సభ్యులు సీపీ గోయల్, సునీల్ లిమాయే, చంద్రదత్ దాదాపు గంటపాటు 400 ఎకరాల స్థలంలో కలియ తిరిగి అక్కడి పరిస్థితులను రికార్డు చేశారు. HCU విద్యార్థులతోనూ కమిటీ సమావేశమైంది. విద్యార్థులు కంచ గచ్చిబౌలి భూముల్లోని క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తూ రూపొందించిన నివేదికను కమిటీకి అందజేశారు.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కంచ గచ్చిబౌలి భూముల పరిశీలన అనంతరం సుప్రీం కోర్టు సాధికారక కమిటీ ఛైర్మన్, సభ్యులు తాజ్ కృష్ణా హోటల్‌కు వెళ్లారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జీఏడీ ముఖ్య కార్యదర్శి రఘునందన్, సీఎంవో కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, డీజీపీ జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జలమండలి ఎండీ, టీజీఐఐసీ ఎండీతో సమావేశమైంది. కంచ గచ్చిబౌలి భూములపై ప్రభుత్వ అధికారులతో కమిటీ చర్చించింది. అనంతరం కంచ గచ్చిబౌలి భూములపై కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక సమర్పించింది. ఆ తర్వాత హెచ్‌సీయూ పాలక వర్గంతో సాధికారక కమిటీ ప్రత్యేక భేటీ అయింది. వరుస భేటీల అనంతరం సుప్రీంకోర్టు సాధికార కమిటీ పర్యటన ముగించుకుని ఢిల్లీ పయనమైంది. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలు భూములు తెలంగాణ ప్రభుత్వానివేనని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కి ఆ భూములతో సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు సాధికార కమిటీకి స్పష్టం చేసినట్లు సమాచారం. అక్కడ ఉన్నది అటవీయేతర ప్రాంతమేనని, రెవెన్యూ, అటవీశాఖల రికార్డుల్లో ఎక్కడా ఇది అటవీభూమిగా నమోదుకాలేదని పేర్కొన్నట్లు తెలిసింది.
వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ చెరువులున్నాయి? వన్యప్రాణులు ఎక్కడ తిరుగాడుతున్నాయి? చెట్లు కొట్టేసిన ప్రాంతమెక్కడ? అంటూ ప్రశ్నించారు. టీజీఐఐసీ అధికారులు చదును చేయించిన ప్రాంతాన్ని

..మిగతా 2 లో

## 400 ఎకరాలు హెచ్‌సీయూవే

- 2012లోనే కలెక్టర్ చెప్పారు
- సీసీఎల్ఏకు లేఖ కూడా రాశారు
- అనుమతి లేకుండా చెట్లుకొట్టారు
- మూడు జింకలను చంపేశారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు
- కేంద్ర కమిటీకి బీఆర్ఎస్ నివేదిక

..మిగతా 2 లో

# కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యమే

- మేం సన్న బియ్యం ఇస్తున్నాం
- త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ
- ప్రజాప్రతినిధులు సన్న బియ్యం లబ్ధిదారులతో కలసి భోజనం చేయండి
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

'దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి సారిగా పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణాకు దక్కిందని మంత్రి పేర్కొన్నారు. 'కేంద్రం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్న ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదు. కేంద్రం సరఫరా చేసేది ఇప్పటికీ దొడ్డు బియ్యమే. అదీ కుడా కొందరికే పరిమితం. సన్న బియ్యం పంపిణీ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం

..మిగతా 2 లో



## మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

- ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- తల్లి అంత్యక్రియలకు అనుమతి
- షకీల్‌పై పాక్ష్యాల తారుమారు కేసు

2 లో

# యంగ్ ఇండియా నా బ్రాండ్

- మహాత్ముడి స్ఫూర్తితో రూపకల్పన
- విద్య, వైద్యం, ఉపాధికే ఫస్ట్ ప్రయారిటీ
- తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంది
- ఎన్టీఆర్ బ్రాండ్ 2 కిలోల బియ్యం
- చంద్రబాబుకు ఐటీ, రైతు బాంధవుడిగా వైఎస్సార్, వారిలాగే నాకూ ఓ బ్రాండ్
- అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ బడుల్లోనూ ప్రీస్కూల్ విధానం
- పోలీసు స్కూల్‌కు 100కోట్ల కార్పస్ ఫండ్
- పోలీసుల కష్టాలు నాకు తెలుసు
- సీఎం రేవంత్ రెడ్డి
- మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని, వాటిని మరింతగా బలోపేతం చేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని, విద్యఉపాధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. మహాత్ముడి స్ఫూర్తితో రాష్ట్రంలో యంగ్ ఇండియా బ్రాండ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని మంచిరేవులలో పోలీసుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి

..మిగతా 2 లో



..మిగతా 3 లో

# అకాల వర్షానికి పంటలు ఆగం

- తడిసిన ధాన్యం రాశులు.. దెబ్బతిన్న వరి, మొక్కజొన్న
- పలుచోట్ల వడగండ్ల వాన.. పిడుగుపాటుకు ఇద్దరి మృతి
- విద్యుత్తుకు అంతరాయం.. మరో రెండు రోజులు వర్షాలు
- అధికారులూ అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం



## తహవ్వుర్ రాణా అరెస్ట్

- ప్రత్యేక విమానంలో యూఎస్ నుంచి ఢిల్లీకి
- వెంటనే అధికారికంగా అరెస్ట్‌చేసిన ఎన్ఐఏ
- 18 రోజుల ఎన్ఐఏ కస్టడీ
- 26/11 ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన సూత్రధారి

2 లో

# స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్

- ప్రజల నుంచి అనూహ్య స్పందన
- తొలిరోజు 626 మంది స్లాట్ బుకింగ్
- ప్రజలకు న్యాయమైన, వేగవంతమైన సేవలు
- రాష్ట్రవ్యాప్తంగా 22 చోట్ల అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడ మే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

..మిగతా 2 లో

# సర్కారు కాలేజీల్లో తెలుగు కనుమరుగు

- మార్కుల కోసం మాతృభాషకు మంట
- అన్ని ప్రభుత్వ కాలేజీల్లోనూ 'సంస్కృతం'?
- వివరాలు కోరిన ఇంటర్ విద్య సంచాలకులు
- వచ్చే ఏడాదే అమలు చేయాలని యోచన?



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ తెలుగుకు గండికొట్టే ప్రయత్నాలు మళ్లీ మొదలయ్యాయి. అన్ని కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని

..మిగతా 2 లో



..మిగతా 3 లో

# 23 వేల ఎకరాల్లో పంటనష్టం

**తొలుత 8,408 ఎకరాలుగా నిర్ధారణ**

- మరో 14,956 ఎకరాల్లో నష్టం
- వెల్లడించిన మంత్రి తుమ్మల

# ఆ 400 ఎకరాలు ప్రభుత్వానిదే

మొదటిపేజీ తరువాయి

కూడా పరిశీలించారు. సుమారు 2 గంటల సేపు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం తాము బస చేసిన హోటల్‌కు చేరుకున్నారు. భోజనానంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఐటీ, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, హెచ్‌సీయూ ఛాన్సలర్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి, వీసీ ప్రొఫెసర్ బీజే రావు, రిజిస్ట్రార్ దేవేశ్ నిగమ్‌లతో సమావేశమయ్యారు. అనంతరం హెచ్‌సీయూ విద్యార్థి సంఘం సహా పలువురు ప్రతినిధులు, భాజపా, భారాస పక్షాల నాయకులతో వేర్వేరుగా భేటీ అయి.. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో భేటీ సందర్భంగా.. భూములు, చెట్ల నరికివేతకు సంబంధించిన పలు అంశాలపై కమిటీ ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఎంత విస్తీర్ణంలో చెట్లు నరికేశారు.. వాల్టా చట్టాన్ని అనుసరించారా? అని కమిటీ ప్రశ్నించినట్లు తెలిసింది. '100 ఎకరాల విస్తీర్ణంలో చెట్లు తొలగించాం. వాల్టా చట్టాన్ని అనుసరించాం. అనుమతులకు మినహాయింపు ఉన్న సుబాబుల్ వంటి చెట్లే అక్కడ దాదాపు 95 శాతం మేర ఉన్నాయి. 120130 చెట్లకు మాత్రం అనుమతులు తీసుకోవాలి. అనుమతులు అవసరమైన వేప తదితర రకాలకు చెందిన దాదాపు 120130 చెట్ల జోలికి వెళ్లలేదు' అని అధికారులు వివరించారు. దీంతో ఈ విషయంపై అటవీ శాఖ ఉన్నతాధికారుల వివరణనూ సుప్రీం కమిటీ అడిగినట్లు తెలిసింది.

# 400 ఎకరాలు హెచ్‌సీయూవే

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

వివాదాస్పద కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీ గురువారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)ను సందర్శించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ బృందం కమిటీతో భేటీ అయింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో డాక్యుమెంట్లు, విజువల్స్‌తో కూడిన నివేదికను హరీశ్‌రావు ఆధ్వర్యంలోని బృందం కమిటీకి సమర్పించింది. కమిటీకి నివేదిక ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇదే విషయమై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 400 ఎకరాల భూములు హెచ్‌సీయూవేనని 2012లోనే కలెక్టర్ సీసీఎల్ఏకు లేఖ రాశారని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

'వాల్టా చట్టం ప్రకారం ఎక్కడైనా చెట్లు కొట్టాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అటవీశాఖ అనుమతి ఇచ్చాకే చెట్లను నరకాలి. ఒక్కో చెట్టుకు రూ.400 డిపాజిట్ చేశాకే కొట్టాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో విద్యార్థులు, ప్రజలు ఆందోళన చేసినా రాష్ట్ర అటవీ శాఖ పట్టించుకోలేదు. అటవీ శాఖ స్పందించకపోవడంతోనే చెట్లు నరికేశారు. ఈక్రమంలోనే అక్కడ జంతువులు చనిపోయాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు, మార్గదర్శకాలు, నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు.

2011లో కంచ గచ్చిబౌలి భూముల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) లక్ష మొక్కలను నాటింది. ఆ భూముల్లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ నాటిన మొక్కలున్నాయి. అరుదైన పక్షులు, జంతువులు, చెట్లు కంచ గచ్చిబౌలి భూముల్లో ఉన్నాయి. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే వాటిని నాశనం చేసింది. కంచ గచ్చిబౌలి భూములను తాకట్టు పెట్టి గతేడాది నవంబర్ 22న రూ.10వేల కోట్లు రుణం తెచ్చారు. రుణం ఇప్పించిన మధ్యవర్తికి రూ.170 కోట్లు లంచం ఇచ్చారు. మధ్యవర్తికి డబ్బు ఇచ్చిన విషయాన్ని సాక్షాత్తూ అసెంబ్లీలోనే చెప్పారు. ఇప్పటికే ఫార్మాసిటీ కోసం 14వేల ఎకరాలు సేకరించారు కదా దానిని అభివృద్ధి చేయండి. అక్కడ ఎలాంటి చెట్లు, వన్యప్రాణులు లేవు. కంచ గచ్చిబౌలి భూములు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కి చెందినవేనని సీసీఎల్ఏకు 2012లోనే అప్పటి కలెక్టర్ లేఖ రాశారు' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యమే

మొదటిపేజీ తరువాయి

చారిత్రత్మక నిర్ణయం తీసుకుని అమలులోకి తెచ్చాక కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 20 శాతం అదనంగా వెచ్చించి అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం'అని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

**సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేయాలి..**

'స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇంతకు మించిన సంక్షేమ కార్యక్రమం మరోటి ఉండబోదు అని పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరూ భాగస్వామ్యం కావడమే కాకుండా సన్న బియ్యం లబ్ధిదారులతో కలసి భోజనం చేయాలని తద్వారా పేదల పట్ల కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్రత్యేక దృష్టిని ప్రజలు గుర్తిస్తారని ఆయన ప్రజాప్రతినిధులకు ఉద్బోధించారు. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున అందిస్తున్న సన్నబియ్యం పై రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 13,000 వేల కోట్లు ఖర్చు చేస్తున్న విషయాన్ని ప్రజల్లోకి విరివిగా తీసుకుపోవాలని ఆయన ప్రజాప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.

**సన్నబియ్యం పంపిణీలో కేంద్రం పాత్ర లేదు**

ప్రతి సంవత్సరం మూడు కోట్ల 10 లక్షల మందికి ఉచితంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సరఫరా చేయలని నిర్ణయించామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు.'సన్నబియ్యం సరఫరాకు ముందు కేంద్రం, రాష్ట్రము కలిపి రూ.10,665 కోట్లు ఖర్చు చేసి పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం పక్కదోవ పట్టి అనేక అక్రమాలకు తెర లేవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి అంకురార్పణ చుట్టిందని అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా రూ.2,858 కోట్లు భారం పడినా సంవత్సరానికి మొత్తంగా రూ.8,033 కోట్లు ఖర్చు పెట్టి ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

**అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డు**

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని త్వరితగతిన పరిశీలన జరిపి తెల్ల రేషన్ కార్డులు అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టబోతున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణా ఆవిర్భావ సమయంలో 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ ప్రభుత్వం మంజూరు చేసింది కేవలం 49,479 తెల్ల కార్డులే నని ఆయన ఎద్దేవా చేశారు.


విశాలభారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
11.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్

శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి వచ్చిందని, ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు ఆయన సూచించారు. తొలిరోజు స్లాట్ బుకింగ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ


- చైర్మన్‌గా బీఎం వినోద్ కుమార్
- వైస్ చైర్మన్‌గా మంద భీంరెడ్డి
- గౌరవ సభ్యులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే
- గల్ఫ్ కార్మికులకు అందుతున్న సంక్షేమంపై పరిశీలన
- ఏడాదిలో ఇచ్చిన హామీ నెరవేర్చని సీఎం రేవంత్



డా. బి. ఎం. వినోద్ కుమార్, చైర్మన్



మంద భీంరెడ్డి, వైస్ చైర్మన్



(BY ORDER IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT
// FORWARDED BY ORDER //
SECTION OFFICER

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు...గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం జీవో విడుదల చేశారు. రెండేళ్ల కాలపరిమితి గల ఈ కమిటీ చైర్మన్ గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్‌గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డి లను నియమించారు. జీఏడీ ప్రోటోకాల్, ఎన్నారై విభాగానికి చెందిన జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ అధికారి కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు.

కమిటీలో గౌరవ సభ్యులుగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ లను నియమించారు. గల్ఫ్ వలసలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసీ కార్మిక నాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, డా. లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారా గౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు.

**సీఎం హామీ నేపథ్యంలో...**

గత సంవత్సరం ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ తాజ్ దక్కన్‌లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని అల్పాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళ, పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఈ కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శిస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా... సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) రూపకల్పన తో పాటు, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమ బోర్డు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బోధన్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్‌కు ఇప్పటికే అరెస్ట్ వారెంట్ జారీ అయింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నాయి. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులకు కోరారు మాజీ ఎమ్మెల్యే. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో సాక్షాల తారుమారుకు సంబంధించి షకీల్‌పై కేసు నమోదైంది. ఈ కేసు నమోదు విషయం తెలుసుకున్న షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. దీంతో ఆయనపై లుక్‌అవుట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. తాజాగా తన తల్లి అంత్యక్రియల కోసం షకీల్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావడంతో అధికారులు అదుపులోకి తీసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అనుమతించారు.

# తహవ్వూర్ రాణా అరెస్ట్

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ముంబై 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణాను భారత్‌కు విజయవంతంగా తీసుకువచ్చారు. అమెరికా నుంచి అతడిని తీసుకువచ్చిన ప్రత్యేక విమానం గురువారం సాయంత్రం ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది. వెంటనే అతడిని నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారికంగా అరెస్ట్ చేసి న్యాయపరమైన ప్రక్రియను పూర్తి చేసింది. ప్రస్తుతం అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ సంతతికి చెందిన 64 ఏండ్ల కెనడా పౌరుడు రాణాను ఆ దేశం అధికారికంగా భారత్‌కు అప్పగించడంతో ఎన్ఐఏ, నేషనల్ సెక్యూరిటీ గార్డుల రక్షణలో గురువారం అతడిని భారత్‌కు తీసుకువచ్చినట్టు అధికారులు ప్రకటించారు.

166 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. ఈ సందర్భంగా సీజీవో కాంప్లెక్స్‌లోని ఎన్ఐఏ హెడ్‌క్వార్టర్స్‌లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల రోడ్లపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. రాణాను పటియాలా హౌస్‌కోర్టులో హాజరు పర్చేందుకు ఏర్పాట్లు చేశారు. రాణా ఢిల్లీలో దిగిన వెంటనే కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని మీడియా ప్రతినిధులను పోలీసులు ఆదేశించారు. ఎన్ఐఏ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ అడ్వకేట్ దయాన్ కృష్ణన్, ప్రత్యేక ప్రాసిక్యూటర్ నరేంద్ర మన్‌లు కోర్టు వద్దకు చేరుకున్నారు. స్పెషల్ ఎన్ఐఏ జడ్జి చందర్ జిత్ సింగ్ కేసును విచారించారు. రాణా తరపున ఢిల్లీ లీగల్ సర్వీసెస్ ప్రతినిధి అయిన న్యాయవాది పీయూష్ సచ్‌దేవ్ వాదించారు.

**18 రోజుల ఎన్ఐఏ కస్టడీ**

తహవ్వూర్ హుస్సేన్ రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి కోర్టు అనుమతించింది. గురువారం అర్ధరాత్రి ఎన్ఐఏ అధికారులు ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు ప్రత్యేక జడ్జి ఎదుట హాజరుపర్చారు. సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరేందర్ మాన్ ఎన్ఐఏ తరపున కోర్టులో వాదనలను వినిపించారు.

# యంగ్ ఇండియా నా బ్రాండ్

మొదటిపేజీ తరువాయి

గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు అయ్యారని, వారిలో కొద్ది మంది తీసుకున్న నిర్ణయాలు మాత్రం చరిత్రను మలుపు తిప్పాయని గుర్తు చేశారు. "రూ.2కే కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతి పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారు. రైతు బాంధవుడిగా వైఎస్సార్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని ఇవీ ఆ నాయకుల బ్రాండ్స్. ఈ రోజు నేను రూపొందించిన బ్రాండే యంగ్ ఇండియా. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ.. ఇలా ఓ బ్రాండ్ క్రియేట్ చేస్తున్నాం" అని చెప్పారు.

తెలంగాణలో ఏటా 1.10లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాతో బయటకు వస్తున్నారని, వీరికి సరైన ఉద్యోగాలు దొరకని పరిస్థితి ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు లేకపోవడం వల్లే వీరు వెనుకబడుతున్నారని గుర్తించి, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. స్కిల్స్ యూనివర్సిటీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం దొరికేలా కంపెనీలు శిక్షణ ఇస్తున్నాయని చెప్పారు. దీన్ని దేశంలోనే అత్యుత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కోట్ల మంది జనాభా ఉన్నా.. ఒలింపిక్స్‌లో పతకాల వేటలో భారత్ వెనుకపడిపోతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులను తీర్చిదిద్దడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమని పేర్కొన్నారు."రాష్ట్రంలోని 11,500 ప్రైవేటు స్కూళ్లలో 36 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, 29,500 ప్రభుత్వ స్కూళ్లలో 18.50 లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందని విద్యా రంగ మేధావులతో చర్చించినపుడు ఒక విషయం అర్థమైంది. ప్రభుత్వ బడుల్లో ఐదేళ్లు దాటిన పిల్లలకు అడ్మిషన్లు ఇస్తుంటే.. ప్రైవేట్ స్కూళ్లల్లో మూడో ఏడాది నుంచే ప్రీస్కూల్ విధానం ఉంది.

# సర్కారు కాలేజీల్లో తెలుగు కనుమరుగు

ప్రవేశపెట్టేందుకు అవసరమైన పోస్టులకు సంబంధించి సవివర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సమాచారం అందించాలని ఇంటర్ విద్య ప్రాంతీయ సంచాలకులు అన్ని కాలేజీల ప్రిన్సిపాళ్లకు ఈనెల 8న ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటికే ఉన్న సంస్కృత అధ్యాపకుల పోస్టులు, చదువుతున్న విద్యార్థుల సంఖ్యనూ తెలపాలని, కొత్తగా ఎన్ని పోస్టులు అవసరమవుతాయో పేర్కొనాలని ఆదేశించారు. కాలేజీల నుంచి సమాచారం వచ్చిన తర్వాత దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఇదే జరిగితే ఇంటర్‌లో తెలుగు పూర్తిగా కనుమరుగవుతుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్త చేస్తున్నారు. మార్కులు ఎక్కువగా వస్తాయన్న ఉద్దేశంతో ద్వితీయ భాషగా సంస్కృతంను ఎంచుకునే జాఢ్యం కార్పొరేట్, ప్రైవేటు కాలేజీల్లోనే ఎక్కువగా ఉంది. దీన్ని ప్రభుత్వ కాలేజీలకూ వర్తింపజేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ కాలేజీల్లో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా అమలుచేయాలన్న నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు, తెలుగు భాషా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎందుకూ అక్కరకు రాని సంస్కృతం భాషతో విద్యార్థులకు మార్కులు పెరుగుతాయని ఇంటర్ విద్య అధికారులు చెప్పడం... వారి అవివేకానికి నిదర్శనమని మండిపడుతున్నాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
11.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## జెఎంఆర్ మెట్టు ఫిలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో నూతనంగా నిర్మించిన జెఎంఆర్ మెట్టు ఫిలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# రైతులు పురుగుమందుల వాడకంపై అవగాహన, ర్యాలీ

సైదాపూర్ , విశాలభారతి:
మండలం లోని ఎక్లాస్పూర్,ఆరెపల్లి గ్రామాల్లో రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు మరియు ర్యాలీ ఏర్పాటు చేశారు. రైతులు క్షేత్ర ప్రదర్శన చేసి పురుగులను గమనించి ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటితేనే పురుగుమందులు పిచికారి చేయాలని,అలాగే పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తప్పక రక్షణ దుస్తులు(పి. పి. ఈ )ధరించాలని, అనగా ముఖానికి మాస్క్, తలకి హెల్మెట్ ,శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు, కళ్ళకి అద్దాలు, చేతులకు గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకొని స్ప్రే చేయాలని,అలాగే ఎరుపు రంగు గుర్తు కలిగినటువంటి మోనో మరియు ఇతర మందులు వాడరారని, అలాగే పర్యావరణానికి హాని కలిగించే పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని,పురుగు మందులు కొట్టేటప్పుడు రెండు మూడు రకాల పురుగు మందులు కలిపి కొట్టరాదని, మార్కెట్లో రిజిస్టర్ చేయబడిన పురుగుమందులను మరియు కాంబినేషన్ రూపంలో ఉన్న పెస్టిసైడ్స్ వాడాలని, రైతులు ఐఎల్ఓ 138 ప్రకారం బాల కార్మికులతో ఎలాంటి పనులు చేయించరాదు.*18 సంవత్సరాలు నిండిన వారే ప్రమాదకరమైన పనులు చేయాలని, రైతులు కూలీలకు కనీస వేతన చట్ట ప్రకారం కూలీ డబ్బులు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పత్తిని చెత్త చేదారం లేకుండా కాటన్ సంచుల్లో ప్రత్తి ఏరుకోవాలని, కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలపడం జరిగింది. పైన చెప్పిన విషయాలను తప్పక ఆచరిస్తూ తమ ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణను కాపాడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. సి. ఐ సమన్వయకర్తలు రామారావు, దమయంతి, రమేష్,సాయికిరణ్,తిరుపతి, జితేందర్ రెడ్డి, , సోనీ, మమత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యువతకి రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి

- యువ వికాసం పథకంకి ఆన్ లైన్ లో చేసిన
- దరఖాస్తును స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలి.
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట,విశాలభారతి:
నిరుద్యోగ యువతకి స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తుందని, యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు మంజూరు చేసేందుకు ఏప్రియల్ 14 వరకు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తుకి ఆధార్, బ్యాంకు అకౌంట్, క్యాస్ట్ సర్టిపికెట్,రవాణా రంగంలో దరఖాస్తు చేసుకున్న వారు లైసెన్స్ లను జత చేసి రూరల్ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో.. అలాగే అర్బన్ ప్రాంతానికో చెందిన వారు మున్సిపాల్టి కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని,దరఖాస్తులని అధికారులు పరిశీలించిన తదుపరి జూన్ 2 వ తేదీన లబ్ధిదారుల జాబితా ప్రకటించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు ఎన్ని ధరఖాస్తులు ఎ యూనిట్లకి వచ్చాయని అడగగా సూర్యాపేట రూరల్ మండలంలో డైరీ,రవాణా రంగం, కిరాణం షాప్ లకి ఎక్కువగా వస్తున్నాయని ఇప్పటి వరకు 1600 మంది ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోగా 450 లబ్ధిదారులు మాత్రమే ధరఖాస్తులు ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించారని ఎంపిడిఓ కలెక్టర్ కి వివరించారు.

**నమూనా ఇంటిని పరిశీలన.**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద నిర్మించే నమూనా ఇంటిని సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి 5 లక్షల వ్యయం తో ఇందిరమ్మ ఇండ్లను ఎలా నిర్మించాలో ఇంటికి ఉపయోగించిన సామాగ్రి, చేసిన ఖర్చుల వివరాలతో కూడిన పట్టికను ఇంటి ముందు ప్రదర్శించి లబ్ధిదారులకి అవగాహన కల్పించటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బాలకృష్ణ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పేటలో జీతం కోసం ధర్నా చేసిన ప్రైవేటు స్కూల్ టీచర్

- తాను చదువు చెప్పే పాఠశాల ముందు బైఠాయించిన ఉపాధ్యాయుడు.

సూర్యాపేట, విశాలభారతి:
తాను చదువు చెప్పే పాఠశాల ముందు పిల్లలు చూస్తూ ఉండగా ఓ ఉపాధ్యాయుడు జీతం కోసం బైఠాయించడంతో పలువురికి కన్నీరు తెప్పించింది. పాఠశాలలో గత రెండు నెలలుగా జీతం అందకపోవడంతో ప్రైవేట్ టీచర్ ధర్నా చేసిన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. జిల్లా కేంద్రానికి చెందిన ఎస్ఎల్కే స్కూల్ లో పోలుమల్లకి చెందిన నల్ల ఆదిరెడ్డి ఇంగ్లీష్ బోధించేందుకు జూన్ లో జాయిన్ అయ్యాడు. అప్పటినుండి అడపాదడపగా జీతం ఇస్తుండగా ఆదిరెడ్డికి కుటుంబం గడవడానికి ఇబ్బందిగా ఉంది. దీంతో ఆయన మార్చి 24న స్కూల్ కి వెళ్లడం మానేసి జీవనోపాధి కోసం కూలి పనికి,సుతారి పనికి వెళ్తున్నట్లు ఆయన పేర్కొంటున్నాడు. ఫిబ్రవరి,మార్చి 24 వరకు సుమారు 18వేలు జీతం రావాలని పాఠశాలకు రావడంతో మేనేజ్మెంట్ అందుబాటులో లేకపోవడంతో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. పూట గడవని పరిస్థితి ఉందని ఎంత బ్రతిమలాడినా ఈనెల 17న మొత్తం జీతం ఇస్తానని మేనేజ్మెంట్ పేర్కొన్నదని ఆదిరెడ్డి తెలిపారు. అధికారులు పట్టించుకొని జీతం ఇప్పించాలనే కోరుతున్నాడు.ఏది ఏమైనా ఇలాంటి పేద గురువుకి తిండి లేకపోతే వారు చదువు చెప్పే పరిస్థితి ఉండ బోదని గ్రహించి,వారి ఇబ్బందులు తొలిగిపోవాలని ఆశిద్దాం.



# మండలంలో జై బాపు జై భీమ్ కార్యక్రమం

విశాలభారతి, ఎల్కతుర్తి:
ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సన్నిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు గొర్రె మహేందర్ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సుఖినే సంతాజీ పొన్నం యువసేన అధ్యక్షులు తంగళ్ళపల్లి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల తిరుపతి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల, తిరుపతి సింగల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, డాక్టర్ మధుకర్ రవి ప్రసాద్ లక్ష్మీనారాయణ రత్నాకర్ రావు మండల, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈర భీమ్,రాజ్ మణి కిరణ్, మండ సుమన్, అర్జున్, గుడెల్లి నవీన్ గడిపి నాగరాజు వినోద్ వేణు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిజెపి పార్టీ అభియాన్ ప్రముఖ్ చల్లగుండ ప్రభాకర్ రెడ్డి

విశాలభారతి,ఎల్కతుర్తి:
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా శాఖ నిర్వహించినటువంటి పార్టీ అభియాన్ కార్యక్రమాలకు 56 డివిజన్ కు ముఖ్యఅతిథిగా డివిజన్ అభియాన్ ప్రముఖ్ చల్లగుండ ప్రభాకర్ రెడ్డి మరియు నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల చంద్రమౌళి, 56 డివిజన్ అధ్యక్షులు మందోటి మహేందర్ పటేల్ మరియు డివిజన్ కన్వీనర్ వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కో కన్వీనర్స్ కోటగిరి నరేందర్, బొద్దు రెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జరిగిన మూడు అంశాలపైన కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఒకటవ అంశం సంస్థ గతంగా బీజేపీ అభివృద్ధి, రెండవ అంశం భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారం చేపట్టాలని లక్ష్యంతో పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి అమృత రావు, కిసాన్ మోర్చా కార్యదర్శి కటకం రాజేష్, బూతు అధ్యక్షులు ముల్కనూర్ చంద్రమౌళి, కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, గుగులోతూ హుస్సేన్ నాయక్, కటకం రాజేష్, చెరుకుపల్లి యోగేశ్వర్, గోపగాని సతీష్ , తంగాలపల్లి రామ్ చందర్, పేరాల కుమారస్వామి, కొత్తపల్లి చందు, వెంకట్రాజం, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పంటలు ఆగం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో గురువారం గాలివాన బీభత్సం సృష్టించింది. పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఆరబెట్టిన ధాన్యం, ఇతర పంటలు తడిసిపోయాయి. మంగళవారం కూడా గాలివానతో పంటలకు నష్టం వాటిల్లింది. పగబట్టినట్లు గురువారం మరోసారి విరుచుకుపడింది. జనగామ, నల్లగొండ జిల్లాల్లో ఓ రైతు, గొర్రెల కాపరి పిడుగుపాటుకు మృతిచెందారు. హైదరాబాద్లో ఈదురుగాలుల ధాటికి చెట్లు కూలిపోయాయి. హోర్డింగులు విరిగిపడ్డాయి. రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం వరకు ఎండ మాడ్చేయగా... సాయంత్రం అయ్యేసరికి వాతావరణం మారిపోయింది. గాలివాన మొదలై.. రైతులకు కడగండ్లు మిగిల్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ, నవీపేట, మోస్రా, ఎడపల్లి, నిజామాబాద్ పట్టణం, రూరల్తో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. కల్లాల్లో ఉన్న ధాన్యం, జొన్న, మొక్కజొన్నతోపాటు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులోనూ పసుపు తడిసిపోయింది. పెంచికల్పాడ్ గ్రామంలో వడగళ్ల వాన కురవడంతో ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో పలుచోట్ల వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలుచోట్ల వడగండ్ల వాన కురిసింది. కోనరావుపేట, మంగళ్లపల్లె, అనంతగిరి, బొల్లారంలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. మహబూబ్నగర్ జిల్లా దేవరకద్రలో మార్కెట్ యార్డ్లో ధాన్యం తడిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మార్కెట్ యార్డులో ధాన్యం రాశులు తడిసిపోవడంతో నీటిని తొలగించేందుకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం అమలూరులో ఉరుములు, మెరుపులతో చెట్టు కిందకు వెళ్లిన గొర్రెల కాపరి మేకల చిన్నరాములు (60) పిడుగుపాటుకు మృతిచెందాడు. నల్లగొండ, దేవరకొండల్లో వర్షంతో ప్రధాన వీధులు జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వరి, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ గాలివాన బీభత్సం సృష్టించింది. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లా నాగల్గిద్దలో రైతు వేదిక పైకప్పు ఎగిరి కింద పడింది. పిడుగుపాటుకు మెదక్ జిల్లా జగ్గంపేట గ్రామ పంచాయతీపై విద్యుత్ వైర్లు కాలిపోయాయి. మెదక్ పట్టణంలో చెట్ల కొమ్మలు తీగలపై పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సిద్దిపేట జిల్లాలో 10 వేల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లింది.

# వివాహిత అదృశ్యం




పెద్ద అంబర్ పేట్ ,విశాలభారతి:
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి శంకర్ నగర్ కాలనీకి చెందిన గోడ్డేంటి సంతోష వివాహిత అదృష్టమైనట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే శంకర్ నగర్ కాలనీ,మెగాసిటీ స్కూల్ పక్కన నివాసం ఉంటున్నటువంటి సంతోష భర్త గోడెంటి రాజు వీరికి వివాహం జరిగి 17 సంవత్సరాలు అవుతుందని వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. భార్యాభర్తల మధ్య గొడవతో సంతోష మంగళవారం తన భర్త గొడెంటి రాజుతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోతా అని చెప్పి వెళ్తుండగా భర్త రాజు వెళ్ళొద్దని చెప్పిన వినిపించుకోకుండా ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగింది, తను కోపం తగ్గిన తర్వాత గోడెంటి సంతోష తనే తిరిగి వస్తుందని భర్త రాజు ఎదురుచూసిన తను ఇంటికి తిరిగి రాకపోవడంతో ఎదురు చూసి తను తిరిగి రాకపోయేసరికి గురువారం గోండేటి సంతోష కనిపించకుండా పోయిన విషయం గురించి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

# 23 వేల ఎకరాల్లో పంటనష్టం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 23,364 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. గతనెల కురిసిన వర్షాలకు 8,408 ఎకరాల దెబ్బతిన్నట్టు నిర్ధారణ అయిందని, బాధిత రైతులకు త్వరలోనే పరిహారం అందిస్తామని తెలిపారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు 14,956 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు ప్రాథమిక అంచనా వేసినట్టు తెలిపారు. 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం' అనే నూతన కార్యక్రమాన్ని జూన్ తొలివారంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ పథకం కింద వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలను అందించనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు ఈ పథకం కింద విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు.

# పూలే ఒక దిక్సూచి



దేశంలో మహాత్ముడు అని అనగానే గాంధీ గుర్తుకు వస్తాడు. కానీ అంతకంటే ముందు మహాత్ముడు ఉన్నారు. ఆయన ఎవరో కాదు మహాత్మా జ్యోతిబా పూలే. భారత దేశానికి వెలుగులు పంచిన వారు మహోన్నత మానవుడు.

సమాజ సేవకుడైన జ్యోతీబా పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. పూలేను తన ఉద్యమ గురువుల్లో ఒకరిగా మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావించారు.

**అసమానతలు లేని సమాజాన్ని కోరుకున్న మహనీయుడు పూలే..**

మహాత్మా జ్యోతిబా పూలే కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా మహిళలు మరియు నిమ్న కులాల హక్కుల కోసం వాదించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. భారతదేశంలో మహిళా విద్య మరియు సాధికారత కోసం జరిగిన ఉద్యమంలో పూలే ఒక మార్గదర్శక వ్యక్తి. సాంప్రదాయ నిబంధనలను ఉల్లంఘించి, ప్రస్తుత సామాజిక క్రమాన్ని సవాలు చేస్తూ, 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. విద్య, సామాజిక సంస్కరణ మరియు సమానత్వం ద్వారా అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సత్యశోధక్ సమాజ్ (సత్య అన్వేషకుల సంఘం)ను కూడా పూలే స్థాపించారు.

నాటి సమాజంలో మూఢ ఆచారాలైన కన్యాశుల్కం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే పోరాటాలు చేశాడు. భావ సారూప్యత కలవారందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి సమాజానికి ఒక కొత్త మార్గాన్ని చూపాడు. చిన్న వయస్సులో వితంతువులైన వారికి స్వయంగా వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రధిబంధక్ గృహ" స్థాపించాడు. నాటి సమాజంలో వితంతువులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను గ్రహించి వారి కోసం ఆశ్రమాన్ని స్థాపించారు. వితంతు మహిళలలకు శిరోముండనం చేసే ఆనవాయితీకి స్వస్తి పలకాలన్నారు. శిశుహత్యలు, బాల్యవివాహాల నివారణ కోసం ప్రత్యేక చొరవ తీసుకొని అండగా నిలిచారు.

**మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే..**

పూలే అత్యంత ముఖ్యంగా విద్య కోసం ఆయన నిరంతరం పరితపించేవారు. అజ్ఞానం మరియు దోపిడీ సంకెళ్ల నుండి అణగారిన ప్రజలను విముక్తి చేయడానికి విద్య కీలకమని ఆయన దృఢంగా విశ్వసించారు. భారతదేశంలో సార్వత్రిక విద్య మరియు బాలికల విద్య కోసం అటువంటి ఆలోచనలు రాడికల్‌గా పరిగణించబడే సమయంలో, పూలే, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించారు.

**జ్యోతిబా పూలే రచనలు..**

పూలే ఆయన స్థాపించిన సంస్థ పేరు సత్యశోధక్ సమాజ్. మహాత్మా పూలే రాసిన 'సర్వజనిక సత్యధర్మ' అనే గ్రంథం సత్యాన్వేషణ సమాజానికి ప్రామాణిక గ్రంథంగా పరిగణించబడుతుంది.

సమాజ స్వరంగా, 'దీనబంధు' వారానికొకసారి ప్రచురించబడింది. మహాత్మా పూలే రాసిన 'అన్‌టచబుల్స్' అనే అముద్రిత పుస్తకం దళితుల గురించి. 1869లో బ్రాహ్మణ పూజారుల దోపిడీని పూలే 'బ్రాహ్మణాచే కసబ్'లో వెల్లడించాడు.

1873లో 'గులాంగిరి'లో ఆయన నిమ్న కుల బానిసత్వం యొక్క చారిత్రక అవలోకనాన్ని అందించారు. 'గులామగిరి'ని అమెరికాలోని ఆఫ్రికన్‌అమెరికన్లకు అంకితం చేశారు. జోతిరావు తన మరణానికి ముందు సర్వజనిక్ సత్యధర్మాన్ని రాశాడు, కానీ అది అతని మరణం తర్వాతే ప్రచురించబడింది.

**జ్యోతిబా పూలే కు మహాత్మా బిరుదు.**

1888లో, బొంబాయి ప్రజలు ఆయనను సత్కరించి, 'మహాత్మా' అనే బిరుదును ప్రదానం చేశారు. రైతులు మరియు బహుజన వర్గాల సవాళ్లను ముందు ఉంచి, ఆయన ప్రగతిశీల ఆలోచనలను అభివృద్ధి చేసి, మహారాష్ట్రలో మహిళా విద్యకు పునాది వేశారు. 1888 మే 11న ముంబైలోని కోలివాడలో జరిగిన ఒక కార్యక్రమంలో ముంబై ప్రజల తరపున రావు బహదూర్ వాడేకర్ "మహాత్మా" అనే బిరుదును పూలేకు ప్రదానం చేశారు. తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించడం లక్ష్యంగా వారి సాధికారత కోసం తపించిన మహాత్మా పూలే 1890 నవంబరు 28న తుది శ్వాస విడిచారు.

**జాజుల దినేష్.**
9666238266







# ఓటమన్నది ఎరుగకుండా..

**ఐపీఎల్2025లో ఢిల్లీ క్యాపిటల్స్ హవా**
**వరుసగా నాలుగో విజయం నమోదు**
**బెంగళూరును ఓడించిన కేఎల్ రాహుల్**
**53 బంతుల్లో 93 పరుగులు**

విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ హవా కొనసాగుతుంది. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసింది. గురువారం (ఏప్రిల్ 10) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ లో సమిష్టిగా రాణించడంతో పాటు ఛేజింగ్ లో కేఎల్ రాహుల్ (53 బంతుల్లో 93: 7 ఫోర్లు, 6 సిక్సర్లు) అసాధారణంగా పోరాడి జట్టుకు విజయాన్ని అందించాడు. మొదటి బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 17.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసి గెలిచింది. 164 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ కు ఘోరమైన ఆరంభం లభించింది. టాపార్డర్ లో ముగ్గురూ సింగిల్ డిజిట్ కే ఔటయ్యారు. ఓపెనర్లు డుప్లెసిస్ (2), జేక్ ఫ్రేజర్‌మెక్‌గుర్క్ (7) తో పాటు అభిషేక్ పోరెల్ (7) ఔటయ్యాడు. దీంతో 30 పరుగులకే ఢిల్లీ 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో అక్షర్ పటేల్ కాసేపు క్రీజ్ లో ఉండి 15 పరుగులు చేసి పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ఆర్సీబీ గెలుస్తుందనే ఆశలు చిగురించాయి. అయితే రాహుల్, ట్రిస్టన్ స్టబ్స్ జాగ్రత్తగా ఆడుతూ మ్యాచ్ ను గెలిపించాడు.

ముఖ్యంగా కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ చివరి వరకు క్రీజ్ లో ఉండి బెంగళూరు ఆశలపై నీళ్లు చల్లాడు. 93 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరో ఎండ్ లో స్టబ్స్ (38) రాహుల్ కు మంచి సహకారం



అందించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్ కు 111 పరుగులు జోడించి బెంగళూరు విజయానికి ఏ దశలోనూ అవకాశం ఇవ్వలేదు. బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్ రెండు వికెట్లు తీసుకున్నాడు. యష్ దయాల్, సాయుశ్ శర్మ తలో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. సాల్ట్ (17 బంతుల్లో 37:4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (37) మెరుపులు మెరిపించాడు. ఢిల్లీ బౌలర్లలో విప్రజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ తలో వికెట్ పడగొట్టారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
11.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**తిరుమలగిరి, విశాలభారతి :**

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి కి బోనాల పండుగను కుల మతాలకు అతీతంగా గ్రామ దేవత ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించి, చీర శారలతోటి మహిళలు ఘనంగా నిర్వహించి,అమ్మవారికి ప్రశాంతమైన వాతావరణంలో బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# షకీల్ మాతృమూర్తి మృతి పట్ల జీవన్ రెడ్డి సంతాపం

- షకీల్ కుటుంబసభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

**ఆర్మూర్,విశాలభారతి:**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ మాతృమూర్తి మృతి పట్ల బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి గురువారం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బోధన్ లో జీవన్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన షకీల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. జీవన్ రెడ్డి ఆమె అంత్యక్రియలలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు
- భీమ్‌గల్ ఎస్సై జి.మహేష్

**బాల్కొండ,విశాలభారతి:**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు భీమ్‌గల్ ఎస్సై జి. మహేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఎస్సై మహేష్ తెలిపిన వివరాలు...గురువారం ఉదయం సుమారు 5 గంటలకు భీమ్‌గల్ మండలంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కుప్కల్ గ్రామ శివారులో ఇసుక లోడ్ తో వస్తున్న రెండు ట్రాక్టర్ ను ఆపి ట్రాక్టర్ డ్రైవర్లైన సిర్సు రాములు, గ్రామం భీమ్‌గల్,వేముల ప్రశాంత్ గ్రామం భీమ్‌గల్,వీరిని ఇసుకకు సంబంధించి పత్రాలు అడుగగా వారి దగ్గర ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి పైన తెలిపిన ఇద్దరు డ్రైవర్లుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. భీమ్‌గల్ మండలంలో ఎవరైన అక్రమంగా ఇసుక,మొరం తరలిస్తే వారిపై కేసు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేష్ హెచ్చరించారు.




ఆత్మీయ కలయిక సమావేశంలో మాట్లాడుతున్న కొమిరిశెట్టి సాయిబాబా



సమావేశానికి హాజరైన నాయకులు కార్యకర్తలు

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కలయిక

- రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం
- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే ఈ సభను చరిత్రలో నిలిచిపోయే రోజుగా మలుద్దామని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు.పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల, ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు ఆధ్వర్యంలో మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గురువారం ఏర్పాటు చేశారు.ఈ మేరకు కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి,కాంగ్రెస్ సర్కారు చేస్తున్న విధ్వంసాన్ని ప్రజల ముందు ఉంచుతామని చెప్పారు.రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సంక్షోభంలోకి నెట్టేశారని ఆరోపించారు. పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేలాదిమందిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.అంతకు ముందు శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వాళ్ల హరీష్‌రావు మాట్లాడుతూ వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు గడప,గడప నుంచి భారీ ఎత్తున గులాబీ దళాన్ని తరలించాలని కోరారు. రజోత్సవ వేడుకతో మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కి పూర్వ వైభవం రానుందన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ కే ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీ నాయకుడు ముద్దంగుల మల్లేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు,ప్రతి కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,కూకట్పల్లి వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, మారబోయిన రవి యాదవ్,పురుషోత్తం యాదవ్, వాల హరీష్ రావు, రవీందర్ యాదవ్,బాబు మోహన్, జనార్ధన్ గౌడ్, కొల్లూరు మల్లేష్ యాదవ్, మిద్దెల మల్లారెడ్డి,గణేష్, తిరుమల్లేష్,శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్,రామకృష్ణ,శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా,శ్రీనివాస్,బాబూమియా, జమీర్ సలీం,భద్రయ్య,సతీష్ రావు,అలాఉద్దీన్ పటేల్, రాములు,పెద్ద భాస్కర్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ చాంపులాల్ జాతర మహోత్సవం

- గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీశ్రీ చంపులాల్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి
- తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.


**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలంలోని లక్ష్మీ నాయక్ తండ పరిధిలోని గుడి తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ చాంపులాల్ మహారాజ్ పండుగ మహోత్సవం గురువారం స్థానిక గుడి వద్ద గిరిజన సంప్రదాయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా శ్రీశ్రీశ్రీ చంపులాల్ జయంతి ఉత్సవాల్లో భక్తులు వారి మొక్కలను చెల్లించుకొని వేలాదిమంది ప్రజలతో కలసి డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ జాతర వేడుకలో దేవుని వేడుకొని మొక్కలు చెల్లించుకొని అనంతరం మాట్లాడారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన చంపులాల్ 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవుడి గుడికి అభివృద్ధికి నిధులను పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ నుండి ప్రభుత్వం తరపున కోటి రూపాయలు మంజూరు చేయించి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ముదిరెడ్డి రమణారెడ్డి, ధారావత్ వెంకన్న నాయక్, మాజీ కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, వల్దాసు దేవేందర్,నాయకులు యాట ఉపేందర్, సైదిరెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధర్మానాయక్, మండల కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవీందర్ నాయక్, మోహన్ నాయక్, అనిల్ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో హనుమాన్ శోభాయాత్ర

- ఇంటింటికి జై శ్రీరామ్ నినాదం

**విశాలభారతి,భీమదేవరపల్లి:**



ఈనెల 12 న, (శనివారం) హనుమాన్ జయంతి సందర్భంగా ముత్తారం గ్రామంలో మొట్టమొదటిసారిగా హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. త్రికుటేశ్వర ఆలయం నుండి సా. 6 గం.లకు ఆంజనేయుని శోభాయాత్ర ప్రారంభం కానుంది. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో హనుమాన్ దీక్షాపరులు హాజరుకానునట్లు నిర్వాహకులు తెలిపారు. అర్చకులు కోటేశ్వరచారి ఆలయంలో శోభాయాత్రకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఇంటింటికి జైశ్రీరామ్ నినాదాన్ని తీసుకెళ్లి, విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



# కొండగుట్టుకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

**బాల్కొండ,విశాలభారతి:**

వేల్పూర్ మండలంలోని పచ్చల నడకుడ హనుమాన్ మాలధారణ స్వాములు గురువారం కొండగట్టు హనుమాన్ ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలాధారణ స్వాములు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పండుగకు నలభై ఒక రోజు ముందు నుండి హనుమాన్ మాలాధారణలో ఉంటామని అన్నారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఈనెల 14వ తేదీన హనుమాన్ జయంతి ఉన్నందున మా స్వాములు పచ్చల నడుకుడ శివారులో గల వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కొండగట్టు ఆలయానికి బయలు దేరారని తెలిపారు.ఈ పాదయాత్ర నాలుగు రోజులుగా కొనసాగి హనుమాన్ జయంతి రోజున కొండగట్టు ఆలయంలో ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకొని, మరునాడు తిరుగు ప్రయాణం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టక్కరి గంగాధర్,కోల్లె గోపాల్,పోతుల శ్రీనివాస్,సుంకరి సతీష్,భరత్ కుమార్,కొనేపల్లి చిన్నా రెడ్డి, సంగు గణేష్,సంగు దినేష్,సాయి కిరణ్, గోర్తే కిషన్,కోల్లె రఘురాం తదితరులు పాల్గొన్నారు.




# ఘన నివాళులు

- మల్లాడి శ్యాంసుందర్ రెడ్డి దశదినకర్మకు హాజరైన పెద్ది స్వప్న

**విశాలభారతి,నర్సంపేట :**

ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లాడి శ్యామ్ సుందర్ రెడ్డి దశదినకర్మకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్న హాజరై ఘన నివాళులు అర్పించారు. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజ నిర్దేశకులుగా మార్చిన ఘనత గురువు శ్యాంసుందర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, కొమ్మాల దేవస్థానం మాజీ అధ్యక్షులు లింగారెడ్డి, సత్యం సీడ్స్ అధినేతలు మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కర్రు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దుబ్బ రవి పందుల భాస్కర్ పుట్టినరోజు

**మునుగోడు, విశాలభారతి:**

మునుగోడు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుబ్బ రవి పందుల భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి జిల్లా నాయకుడు పాల్వాయి జితేందర్ రెడ్డి మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ళ సైదులు,మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, పందుల మల్లేష్, మాజీ వార్డ్ నెంబర్ పందుల నరసింహ, సాగర్, సునీల్ సులేమాన్, సింగం గిరి, పందుల ఉదయ్, వరుకుప్పుల వెంకన్న, పందుల గంగాధర్,దుబ్బ ప్రభాకర్, ఈద పవన్, ఎల్లేష్, పందుల నరేష్ పాల్గొన్నారు



# బహుజన సూరీడు ప్రభాకరుడి యాదిలో...

- తెలంగాణ ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ 56 వ జయంతి

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

బహుజన ఉద్యమ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ 56 వ, జయంతి ముల్కనూర్ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. గురువారం దళిత, బహుజన సంఘాల నాయకులు చెప్యాల ప్రభాకర్, చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ సేవలను స్మరించుకుంటూ, గుర్తు చేసుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఒక మారుమూల గ్రామంలో పుట్టి (ధర్మారం) బహుజన రాజ్యాధికారం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2021లో బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఈ ప్రాంతమంతా చైతన్యం నింపిన గొప్ప వ్యక్తి ప్రభాకర్ అని అన్నారు. ఆనాడే యువతపై నక్సలైట్ ప్రభావం పడుతుందని గ్రహించి యువతను రాజకీయాల వైపు మళ్ళించినటువంటి నాయకుడని కొనియాడారు. 2001, 2002 సమయంలో ఈ ప్రాంతంలో రానున్న రోజుల్లో కరువు ప్రాంతంగా ఉండబోతుందని గ్రహించి గోదావరి నీళ్లను మళ్లించాలని ఈ ప్రాంతమంతా పాదయాత్ర చేసినటువంటి ముందుచూపు కలిగినటువంటి నాయకుడు అని, మలిదశ తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుండి రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు జిల్లా జేఏసీ కో.చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి, రాష్ట్రం సిద్ధించే వరకు తన గొంతును వినిపించిన మహోన్నతమైన వ్యక్తి ప్రభాకర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఎస్.డి షరీఫుద్దీన్, మాడుగుల కొమురయ్య, కొలుగూరి రాజు, చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, కండే సుధాకర్, మాట్ల వెంకటస్వామి, కండే రమేష్, ఎదులాపురం తిరుపతి, కొమ్ముల రమేష్, మాడుగుల సంపత్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల రమేష్, పోగుల శ్రీకాంత్, సిరిగిరి సాంబయ్య, పుల్ల రామ్, అరకాల అజయ్ కుమార్, గుడికందుల విజయ్, ఇల్లందుల బాబన్న, వేముల జగదీష్, నల్లగొండ నాగరాజు, తాళ్లపల్లి సురేందర్, ఎల్కపెల్లి శ్రీకాంత్, సాతురి నాగరాజు, గడిపే అరుణ్ కుమార్, రాజమౌళి పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
11.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# సంస్థాన్‌లో ఘనంగా హనుమాన్ ఆలయ ప్రారంభం

సంస్థాన్ నారాయణపూర్, విశాలభారతి: నారాయణపూర్ మండల కేంద్రంలోని కోడారి గడ్డ ఆంజనేయ స్వామి గుడి ప్రారంబోస్థావంను గణంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాతలు జక్కిడి చెన్నారెడ్డి దంపతులు , జక్కిడి గోపాల్ రెడ్డి దంపతులు, జక్కిడి రామ్ రెడ్డి దంపతులు గణపతి పూజ, ప్రత్యేక పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో జక్కిడి మహేందర్ రెడ్డి, జక్కిడి కృష్ణ రెడ్డి, జక్కిడి శ్రీధర్ రెడ్డి, జక్కిడి మమతా కృష్ణా రెడ్డి, జక్కిడి వెంకటరెడ్డి దంపతులు, జక్కిడి ధన్వంత్ రెడ్డి దంపతులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, కోడారీ గడ్డ వీరాంజనేయ స్వామిని దర్శించుకొని, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.



## భారీ వర్షా నికి నష్టపోయిన రైతన్న



దేవరుప్పల, విశాలభారతి: మండలం సింగరాజు పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం భారీ వర్షానికి వరి కొనుగోలు కేంద్రంలో న్యాచర్ కోసం ఆర బోసిన వరి ధాన్యం దెబ్బతిని, రైతన్నలకు తీవ్రనష్టం కలిగించి కంటిమీదకునుకు లేకుండా చేసింది. నీటి వరదకు వరి ధాన్యం మొత్తం కొట్టుకు పోవడం తడిసి ముద్దవడ జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ భారీ వర్షానికి దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే తప్పకుండా ఆదుకోవాలని రైతులు కోరుకున్నారు.



కూడళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ లు.



సుందరంగా తీర్చిదిద్దిన ప్రధాన కూడళ్లు

# శేరిలింగంపల్లిలోని కూడళ్లను సుందరికరిస్తాం

- ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,విశాలభారతి: శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అన్ని కూడళ్లను అందంగా తీర్చిదిద్దామని పిఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గచ్చిబౌలి జంక్షన్,నల్లగండ్ల తెల్లాపూర్ చౌరస్తాల వద్ద చేపట్టిన సుందరికరణ పనులను విద్యుత్తు వెలుగులతో అభివృద్ధి చేసిన కూడళ్లను శేరి లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని,అభివృద్ధి చేసిన జంక్షన్ ను నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అన్ని హంగులతో,సకల సౌకర్యాలతో కూడలిని అభివృద్ధి చేయడం, ప్రజలు, వాహనదారులను, చూపరులను ఆకట్టుకునేలా అద్భుతంగా తీర్చిద్దిద్దడం జరిగిందన్నారు.చక్కటి స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన పచ్చదనంతో కూడిన కూడళ్లను ను ఏర్పాట్లు చేశామన్నారు.పిల్లలు, వృద్ధులు,ప్రజలు సేద తిరడానికి అనువుగా కూర్చోడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ప్రతి కూడలిని సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.గచ్చిబౌలిని ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దే దిశగా ప్రతి కూడలిని ఒక పరిపూర్ణ రూపంలో అందుబాటులోకి తెస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల్లో యదేచ్ఛగా ఇంటర్ తరగతులు

- ఇబ్రహీంపట్నంలోని ప్రయివేటు కళాశాలలు సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తున్నాయి
- క్లాసులు నిర్వహించే కాలేజీలపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్



ఇబ్రహీంపట్నం ,విశాలభారతి: సెలవుల్లో తరగతులు నిర్వహించరాదనే ప్రభుత్వ నిబంధనలను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రైవేట్ కళాశాలలు తుంగలో తొక్కుతున్నాయి. ఇంటర్ విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా విద్యార్థులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు జూన్ ఒకటో తారీకు వరకు సెలవులు ప్రకటించిందని తెలిపారు. సమ్మర్ హాలిడేస్ లో తరగతులు నిర్వహిస్తే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని సర్క్యులర్ ఇచ్చినా కార్పొరేట్, ప్రయివేట్ కాలేజీలు బోర్డు నిబంధనలను పట్టించుకోకుండా యథేచ్ఛగా క్లాసులు నిర్వహిస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలపై ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడం దారుణమనీ విమర్శించారు. వెంటనే ఆయా కళాశాలల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఎఐ తరపున డిమాండ్ చేస్తున్నామనీ, లేనిపక్షంలో పెద్దఎత్తున ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు

- నేడే మంచిరెడ్డి కిషన్ రెడ్డి జన్మదినం
- ఘనంగా నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు
- ఎలిమినేడు వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం,విశాలభారతి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి నేడు ఆయన జన్మదినం సందర్భంగా మండలంలోని ఎలిమినేడు వ్యవసాయ క్షేత్రంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 8 గంటల నుండి ఆయన అభిమానులకు , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు , ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని వెంకటరమణారెడ్డి కోరారు.



# ఎస్సి వర్గీకరణ హాస్యాస్పదం

- మాలల జీవితాల్లో చీకట్లు నింపిన కాంగ్రెస్

విశాలభారతి, ఓయూ: మాల యూత్ ఫెడరేషన్ ,మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాందాల భాస్కర్,మాదాసు రాహుల్ లు మాట్లాడుతూ. ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం ని వ్యతిరేకిస్తున్నాం, ఒక వర్గానికి మేలు చేసే విదంగా ఇంకో వర్గాన్ని అన్యాయానికి గురిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ గాంధీ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల విషయంపైవిధంగా మోసం చేశారో,ఈరోజు దళితులను విడదీసి మాలలకి చేసిన ద్రోహానికి తేడా లేదు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అంటూ తెలంగాణ పల్లెల్లో తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా అంబేద్కర్ వెన్నుపోటు పొడిచిన పార్టీ ఈ రోజు పల్లెల్లో తిరగడం హాస్యాస్పదం అన్నారు. గవర్నర్ కాంగ్రెస్ పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారి వర్గీకరణ బిల్లును రివ్యూ చేయకుండా ఆమోదించడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 3 గ్రూప్లుగా ఎస్సిలని విడగొట్టి అందులో మాలలని అత్యంత అభివృద్ధి చెందిన వాళ్ళుగా పరిగణిస్తూ,ఎటువంటి ఎంపరికల్ డేటా ,సైంటిఫిక్ డేటా లేకుండా మాలలని గ్రూప్ 3 లో చేర్చి 5% ఇవ్వడం అనేది అత్యంత హేయమైన చర్యగా మా జాతి ఆర్థిక ,సామాజిక పరిస్థితులని ఎటువంటి అంచనా వేయకుండా ఇష్టారీతిన చేసిన ఈ వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని పేర్కొన్నారు.ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలనీ ఇప్పటికైనా ఎస్సి వర్గీకరణ జరిగిన తీరు పరిశీలించి,ఈ వర్గీకరణ అంశంని ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్, రమేష్ ,రవి, అంజీ, శ్రీకాంత్,నిఖిల్,టింకు, సాయి , నరేష్ ,లింగమూర్తి పాల్గొన్నారు.



# ఓయూలో బంద్ నిర్వహించిన కాంట్రాక్టు అధ్యాపకులు

- అరెస్ట్ కాదు రెగ్యులరైజ్ చేయండి.

విశాలభారతి,ఓయూ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేస్తామని ఇచ్చిన హామీ గురించి అడగడానికి బుధవారం రోజున 12 యూనివర్సిటీల కాంట్రాక్టు టీచర్స్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ని కలిసి మా రెగ్యులరైజేషన్ గురించి అడగడానికి వెళ్ళితే పోలీస్ దాదాపు 800 వందల మంది కాంట్రాక్టు టీచర్స్ ని అరెస్ట్ చేసిన విషయం తెల్సిందే. యూనివర్సిటీ ఉపాధ్యాయులను అప్రజాస్వామికంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం 12 యూనివర్సిటీ లలో బంద్ ల బంద్ లో భాగంగా అన్ని యూనివర్సిటీ లలో నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ లలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ కి రెగ్యులరైజేషన్ చేయాలనీ మద్దతు తెలియజేశారు. ప్రభుత్వం ఇప్పటికయినా తక్షణమే యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయకుండా జ్యాపం జరిగితే రానున్న రోజులలో ప్రభుత్వం త్వరగా యూనివర్సిటీ లలో నిరవధిక సమ్మె చేసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని కాంట్రాక్టు అధ్యాపకులు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ తాళపల్లి వెంకటేష్,డాక్టర్ రామలింగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ హరీష్, పాల్గొన్నారు.

# రూ.2లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే వేముల



బాల్కొండ,విశాలభారతి: మెండోర మండలం దూదిగాం గ్రామనికి చెందిన షఫీ అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చేరారు.ఈ విషయం దూదిగాం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వేంటనే ఆయన వారి వైద్య ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

బాల్కొండ,విశాలభారతి: భీమ్‌గల్ మండలం కుప్కల్ గ్రామానికి చెందిన గున్నాల శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60వేల చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు లబ్దిదారుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్కల్ గ్రామ ఇంచార్జ్ పల్లె శేఖర్,గ్రామ సీనియర్ నాయకులు పెండ్యాల బొర్రన్న,గ్రామ శాఖ అధ్యక్షుడు నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి

- భారతదేశ అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రార్థన.
- బిషప్ దుర్గం ప్రభాకర్.
- పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్.



సూర్యాపేట,విశాలభారతి: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన పాస్టర్స్ సమావేశంలో తెలంగాణ ఆంధ్ర రెండు రాష్ట్రాల సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీలకు కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలనీ ప్రభుత్వంలకు విజ్ఞప్తి చేస్తున్నామనీ అన్నారు.అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ భారతదేశం అభివృద్ధి కోరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్ నగర్ నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ ఉటుకూరి రాజు,పాస్టర్ సి. హెచ్. కిరణ్ కుమార్, రెవ. పంది మార్క్,పాస్టర్ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ యల్క ప్రభాకర్, బోడ లూకా, డి. జాన్ ప్రకాష్, చింత మనిషే, పి. వి. బోయాజ్, పాస్టర్ కొండేటి లాజర్, యం. రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
11.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
7
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



## జై భీమ్ ర్యాలీ పోస్టర్ నీ ఆవిష్కరించిన ఉప్పల

**ఎల్బీనగర్ ,విశాలభారతి :**
అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్బీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు జరుగు జై భీమ్ ర్యాలీ పోస్టర్ నీ నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భగా కమిటీ సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్తని ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ నీ ప్రారంభించాలని కోరడం జరిగింది.ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ప్రపంచ మేధావి, సామాజిక, రాజకీయ విప్లవకారుడు, మానవ హక్కుల ప్రదాత, మహోన్నత రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి , కుల నిర్మూలన సిద్ధాంత కర్త , స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన సమ సమాజ స్వాప్నికుడు బాబాసాహెబ్ డా.బీ.ఆర్.అంబేద్కర్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నక్క మహేష్ మాదిగ,జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం కొటేష్ మాదిగ,జేఏసీ రాష్ట్ర నాయకులు మేడి ప్రసాద్ ,మాదిగ జేఏసీ యువజన రాష్ట్ర నాయకులు ,కొత్తపల్లి అన్వేష్ మాదిగ జేఏసీ యువజన రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓఎమ్ఐఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**నారాయణపేట, విశాలభారతి:**
కోయిల కొండా మండలం ఖాజీపూర్ గ్రామంలో ఓఎమ్ఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శాంసన్, డాక్టర్స్ బ్లేసి గ్రామాలలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబలకు చెందిన జోగిని,దళిత, ఒంటరి మహిళలకు సిజినల్,దీర్ఘకాలిక వ్యాధుల గురించి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొత్తం 100కి పైన మంది జోగిని మహిళలు, దళిత మహిళలు పాల్గొన్నారు.

## చలో బస్తీ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ నగర్ బస్తీలో పర్యటించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, విశాలభారతి:**
బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్ బస్తీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటించారు.బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ నగర్ కు వడ్డేపల్లి రాజేశ్వరరావును రావడంతో బస్తివాసులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బస్తీలో ఉన్న హనుమాన్ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. బస్తీలో ఉన్న రేషన్ షాపు సందర్శించి అక్కడకి వచ్చిన ప్రజలకు ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా వస్తున్న సన్న బియ్యం పంపిణీ చేశారు. జనవరి 1, 2024 నుండి ఐదు సంవత్సరాల పాటు అంత్యోదయ అన్న యోజన 81.35 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాలను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని నెలకు ఒక్కొక్కరికి 5 కిలోల ఆహార ధాన్యాలు కేంద్ర ప్రభుత్వ వాటాగా వస్తున్నాయన్నారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం భరించే వార్షిక ఆహార సబ్సిడీ సుమారు రూ. 2.13 లక్షల కోట్లు రాబోయే ఐదు సంవత్సరాలలో ఉచితంగా బియ్యం ఇతర ఆహార ధాన్యాలు ప్రజలకు అందిస్తూ మొత్తం రూ.11.80 లక్షల కోట్ల వరకు సబ్సిడీ భారాన్ని ప్రజలకోసం భరిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, డివిజన్ నాయకులు శ్రీశైలం, వాణి నాయుడు, నాగరాజు, అనిల్ ,విజయ్, రాజు, రమేష్, ప్రసాద్ బస్తీ వాసలు తదితరులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొడకండ్ల ఏఎంసి చైర్మెన్

**దేవరుప్పల, విశాలభారతి:**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం,రామరాజు పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుందని,ధాన్యం కొనుగోల్లలో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మీ ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోవద్దని,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా ధాన్యాన్ని కొనుగోల్లను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పురుషోత్తం కృష్ణ,నాయకులు దాసగాని తుకారం,బోయిని రాజు,బోయిని భాస్కర్,ఉప్పునూతల సురేష్, బోయిని లింగయ్య, ఉప్పునూతల అయోధ్య, బోయిన చిన్న లింగయ్య, మాదారం యాదగిరి, కొప్పుల ఉప్పలయ్య, బోయిన బాలకృష్ణ, బోయిని నరసయ్య, నంద్యాల రాఘవరెడ్డి, ఐకెపి సభ్యులు ఏపీఓ,వివో, కాంగ్రెస్ నాయకులు,అధికారులు, గ్రామ కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు. బాలకృష్ణ, బోయిని నరసయ్య, నంద్యాల రాఘవరెడ్డి, ఐకెపి సభ్యులు ఏపీఓ,వివో, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శీలం పెంటయ్యకు నివాళులర్పించిన గిరిధర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:**
మండలం ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శీలం పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమల వేసి నివాళులర్పించినమార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య గౌడ్, పసుల అశోక్ యాదవ్ ,మండల కాంగ్రెస్ నాయకులు కొల్లి చల్మ లింగయ్య, లింగాల సత్తయ్య, నారాగాని యకస్వామి, జలగం సీతారాములు పసుల అవిలయ్య, లింగాల సతీష్, శీలం మధు, జలగం గౌతం, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతుల మహేష్‌గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు లింగాల మల్లేష్, షేక్ అంజద్ పాష, శీలం మధు,మరికంటి అశోక్, వినోద్ వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలు అట్టడుగువర్గాలకు చేరాలి

- అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రంగారెడ్డి సమీక్ష

**తుర్కయంజాల్, విశాలభారతి:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులు కృషి చేయాలని, అట్టడుగువర్గాలకు సంక్షేమ ఫలాలు అందాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలుతీరుపై తుర్కయంజాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన యువ వికాసం పథకంలో లబ్దిదారుల ఎంపికను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 14వరకు గడువు ఉన్నందున అధికారులు వీలైనంత ఎక్కువగా ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కోహెడలో నెలకొన్న మంచినీటి సమస్యను 10రోజుల్లోగా పరిష్కరించాలని ఆదేశించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, కరెంట్ సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తుర్కయంజాల్‌ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. అవసరమైతే ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కొశికె ఐలయ్య, కాకుమాను సునీల్, సామ భీంరెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), మర్రి మహేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, గుండా ధన్‌రాజ్, వేముల స్వాతి, మేతరి అనురాధ దర్శన్, రేవల్లె యాదగిరి, పన్నాల మధుసూదన్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్, ఆర్వో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మామిడిపండ్లు గిట్టుబాటు కల్పిస్తాం

- మామిడి పండ్ల క్రయ విక్రయాలను పరిశీలన
- రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి




**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
మామిడి పండ్ల సీజన్ నేపథ్యంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం, అధికారులు మామిడి యార్డు మొత్తం తిరిగి సమస్యలను క్రయవిక్రయాలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ కి వచ్చిన రైతుల సమస్యలను తెలుసుకొని వారి సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మామిడి దిగుబడి అధికంగా ఉన్నదని, మార్కెట్ కి వచ్చే రైతులకు అన్ని రకాలసదుపాయాలు కలిపిస్తున్నామని చెప్పారు. రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని అన్నారు. రైతులకు మంచి గిట్టుబాటు అందించేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. రోజుకు 800 వాహనాలు మార్కెట్ కి వస్తున్న తరుణంలో ట్రాఫిక్ కి ఇబ్బంది కలగాకుండా చూడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ బాస్కర చారి, పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు, దోమలపల్లి అంజయ్య,నవరాజ్,మెగావత్ గణేష్‌నాయక్,రఘుపతి రెడ్డి,మేకం లక్ష్మి,గోవర్ధన్ రెడ్డి,మచ్చెందర్ రెడ్డి,నరసింహ,ఎండీ ఇబ్రహీం తో పాటు మార్కెట్ కార్యదర్శి యెల్.శ్రీనివాస్, హర్ష,విజయ్,మురళి,శ్రీను,శ్రీశైలం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబైన పసుమముల శ్రీ రామగిరి గుట్ట

- మూడు రోజులపాటు జరగనున్న శ్రీసీతారామచంద్రస్వామికల్యాణం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తెలంగాణ ఒంటిమిట్టగా పేరుగాంచిన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు పసుమముల గ్రామంలో రామగిరి గుట్ట పై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. శుక్రవారం ఉదయం హోమము బలిహరణం, నిర్వహించడం జరుగుతుందని సాయంత్రం ఐదు గంటలకు ఎదుర్కోలు, 6 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం దేవస్థాన కమిటీ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, దేవస్థానం పాలక మండలి ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తదుపరి శనివారం ఉదయం విమాన రథోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు ఆదివారం ఉదయం చక్రతీర్థం అవభృ స్నానము పూర్ణాహుతి సాయంత్రం దోపు సేవ రాత్రికి దేవుని సేవలు సంస్కృతిక కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని దేవస్థాన కమిటీ చైర్మన్ కొత్తపల్లి జయపాల్ రెడ్డి తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- ఎంపీడీవో సునీల్ కుమార్
- ఎంఈఓ కే.నాగయ్య

**పినపాక, విశాలభారతి:**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అందజేస్తున్న సౌకర్యాలను వివరించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఎంపీడీవో సునీల్ కుమార్ అన్నారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరానికి కావలసిన యూనిఫాం క్లాత్ ను పాఠశాలల వారీగా పంపిణీ చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభించే నాటికి టైలర్లతో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులచే విత్తన సేకరణ, పాఠశాలల్లో మొక్కలు పెంచడం, ఇంకుడు గుంతల నిర్మాణం, శానిటేషన్ తదితర అంశాలపై తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. నాగయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ గోపాల్, రమణ, విజయలక్ష్మి, ఐకెపి ఎపిఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
11.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# రానున్న రోజులలో బిజెపి దే అధికారం

- మేకల సారంగపాణి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే

**సికింద్రాబాద్, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్ మండి డివిజన్ లోని పలు బస్తీల్లో ప్రధాన కూడలలో జెండాలు ఎగురవేసి పలు బస్తీల్లో పర్యటించారు. అంతకుముందు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారతీయ జనతా పార్టీ తెలంగాణలో కూడా అధికారంలోకి రావాలని భారతదేశ మొత్తం కాషాయం కావాలని సికింద్రాబాద్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జులుగా కుమారస్వామి, ఆకుల సంపత్, చోటా ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కనకట్ల హరి,k. నాగేశ్వర్ రెడ్డి, అంబాల రాజేశ్వరరావు, ఇవి నరేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి, కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఏ ఎలక్షన్లు జరిగిన భారతీయ జనతా పార్టీ అధికారం అని పేర్కొన్నారు. కుటుంబ పాలన అవినీతి అక్రమాలలో కురుక పోయి అధికారం కోల్పోయిన టిఆర్ఎస్, ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన 6 గ్యారంటీల తోపాటు ఒక్క హామీ కూడా నెరవేర్చలేక నికృష్టమైన పాలన కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు గుప్తా, ముతా గణేష్ నీలి శ్రీనివాస్, ఇందిరానగర్ శ్యామ్, కరుణాకర్, వెంకటేష్, రాజు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.

**ఎల్బీనగర్ విశాలభారతి :** మన్సూరాబాద్ డివిజన్, ఆటోనగర్ లో ది హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ & టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విచ్చేసి అసోసియేషన్ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి ఆటోనగర్ ఇండస్ట్రీ ప్రాంతంలో స్వచ్ఛందంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమం చేయడాన్ని అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కొండా కృష్ణ, జగన్, రవికుమార్, సత్యనారాయణ, బాలకృష్ణ, బాబా, బిజెపి నాయకులు వెంకటరమణ, పాతూరి శ్రీధర్ గౌడ్, గుండె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నాలా పూడికతీత పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి:** రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ గురువారం నాలా పూడికతీత పనులను ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో ఉన్న నాలాలలో చెత్తను తొలగించడానికి, శుభ్రం చేయించడానికి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా సుమారు 40 లక్షలతో లింగంపల్లి కనుకుంటా నుంచి సాయి జ్యోతి నగర్ కాలనీ ఉస్కేబావి వరకు నాలా పూడికతీత పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్ తో కలిసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలా చుట్టుప్రక్కల ప్రజలు తీవ్రమైన దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దోమల బెరడ నుంచి ప్రజలను రక్షించడానికి, రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని డిసిల్టింగ్ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి, సత్యనారాయణ, అరుణ్ సింగ్, కిష్ట రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణ రెడ్డి, బలరాం, రాములు, బసవరాజ్, బాగయ్య, రాజేశం, బాలు తదితరులు పాల్గొన్నారు.



## గోమాతలకు గ్రాసం పంపిణీ



**గరిడేపల్లి, విశాలభారతి:** మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలోని గోమాతలకు గ్రాసం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన పాతకోటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీ,కొలిపాక వెంకన్నకవిత దంపతులు ఇద్దరూ రెండు ట్రాక్టర్ గడ్డిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్ట బక్కయ్య, ఎడవెల్లి వెంకటరెడ్డి, మోదాల గంగాధర్,శ్రీను,వీరస్వామి, కాశయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సానుకూల దృక్పథాన్ని పెంచాలి

- దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు ఇవ్వాలి
- సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు చేసేవారికి మీడియాలో ప్రాధాన్యం ఇవ్వకూడదు
- పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో సమావేశం



**హైదరాబాద్, విశాలభారతి:** సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేలా, ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా మీడియా కృషి చేయాలని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సూచించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధులు గురువారం వెంకయ్య నాయుడునీ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రచురించిన విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ ప్రతిని అందించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలు సంచలనాలకు దూరంగా, వాస్తవాలకు దగ్గరగా సమాచారాన్ని ఇవ్వాలన్నారు. సమాజ నిర్మాణంలో, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన మీడియా విశ్వసనీయతను పోగొట్టుకోకూడదని సూచించారు. పాత్రికేయులు నిత్యం దేశహితాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. దేశానికి హాని కలిగించే వార్తలను, సమాచారాన్ని ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ ప్రభుత్వం మన దేశానిదని గ్రహించాలని, అందుకే దేశానికి హాని కలిగించే విధంగా వార్తలు రాయకూడదని సూచించారు. దేశ సమైక్యతను ప్రోత్సహించే వార్తలు, ప్రకృతి వనరులను పరిరక్షించే విధంగా ప్రోత్సహించే వార్తలు రావాలన్నారు. "జర్నలిజం అంటే ఏ ఇజం వైపు మొగ్గు చూపకుండా నిజం మాత్రమే వినిపించే, చూపించే విధంగా ఉండాలి. కొంతమంది నేతలు సమాజాన్ని చీల్చే విధంగా, కులమత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. జర్నలిస్టులు అటువంటి వారికి ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వకూడదు. జాతీయతా భావాన్ని పెంచే విధంగా, సమాజాన్ని ఐక్యంగా ఉంచడానికి పాటుపడే నేతలకు మద్దతుగా జర్నలిస్టులు, మీడియా ఉండాలి." అని సూచించారు.

**మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి**

మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ వెంకయ్యనాయుడు చెబుతూ నూతన విద్యావిధానం మాతృభాషలో ప్రాథమిక విద్యబోధనను తప్పనిసరి చేయడం మంచి పరిణామాన్నారు. త్వరలోనే సాంకేతిక విద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా మాతృభాషలోనే వస్తాయన్నారు. బ్రిటిష్ వలసపాలకులు పోతూ పోతూ ఆంగ్లభాషను మనపై రుద్ది వెళ్లారని, సంపదను కొల్లగొట్టుకుని వెళ్లడమే కాకుండా కొంత మంది మనసులను కూడా దోచుకుని వెళ్లారని, అందుకే వారు రుద్దిన చరిత్రకే ప్రాచుర్యం కల్పిస్తున్నారని చెప్పారు. అలెగ్జాండర్, రాబర్ట్ క్లైవ్ వంటి వారిని గ్రేట్ అన్నారని, మన ఛత్రపతి శివాజీ, మన వీరపాండ్య కట్టబ్రహ్మన, మన అల్లూరి సీతారామరాజు, మన రాణా ప్రతాప్ సింగ్, మన కొమరం భీం, మన రాణీ రుద్రమదేవి గొప్పవారు కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు పరిస్థితుల్లో మార్పు వచ్చిందని, ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారని చెప్పారు. మాతృభాష పట్ల ప్రజల్లో మమకారం పెరుగుతోందని చెప్పారు. మాతృభాషలో మాట్లాడుతూ మిగిలిన ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులన్నీ తెలుగులోనే ఇవ్వాలని, తెలుగు భాషకు మరింత ప్రాధాన్యం పెరగాలంటే తెలుగు మాధ్యమంలో బోధనకు, రాయితీల పథకాలకు ముడిపెట్టాలని సూచించారు.

**వక్ఫ్ సవరణ చట్టంపై..**

వక్ఫ్ సవరణ చట్టంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ విశాల హితాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని ఎవరూ వ్యతిరేకించకూడదన్నారు. ధర్మకార్యాలకు ఇచ్చిన ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూసేందుకు తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అందరూ గౌరవించాలన్నారు. వక్ఫ్ ఆస్తులు కొంత మంది స్వార్థపర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా చూడడమే ఈ చట్టం ఉద్దేశమన్నారు.

**భాష హుందాగా ఉండాలి**

కొంత మంది రాజకీయ నేతలు వాడుతున్న అభ్యంతకర భాషపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాజకీయాల్లో ఉన్నప్పుడు భాష హుందాగా ఉండాలన్నారు. బూతులు మాట్లాడే నేతలకు పోలింగ్ బూత్ లలో సమాధానం చెప్పాలని తాను ఎప్పుడూ చెబుతుంటానని, ప్రజలు అలాంటి నేతలకు బుద్ధి చెప్పడం మనం చూశామని చెప్పారు. జోష్యుల బాలకృష్ణ, హైదరాబాద్ సిటీ ఉపాధ్యక్షుడు కోటిరెడ్డి పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- సిపిఎం నాయకుల నిరసన.

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్య ప్రజల మీద మోయలేని భారం వేసిందని, ఇప్పటికీ బిజీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యవసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగిపోయి,పేదలు మధ్యతరగతి కుటుంబాలకు అధిక భారం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూ, అలివేల, రాజ్య లక్ష్మి,పుష్ప,ఇందిరా, నాగరాణి, నిర్మలమ్మ తోపాటు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ సందర్శించిన ఎంఈఓ

**గరిడేపల్లి, విశాలభారతి:** ట్వినింగ్ ఆఫ్ ద స్కూల్స్ లో భాగంగా ఏంఈఓ ఛత్రు నాయక్ జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కీతవారిగూడెం జడ్పిహెచ్ఎస్, యంపీయుపిఎస్ స్కూల్స్ తాళ్ళ మల్కాపురం, సర్వారం, కుతుబుషపురం, గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలను సందర్శించారు. కంప్యూటర్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్ గ్రంథాలయం, ఐఎఫ్పి ప్యానెల్స్,కిచెన్ షెడ్,గార్డెన్స్ ల ను పరిశీలించారు.పిల్లలో సృజనాత్మకతను వెలికితీయాలి అంటే పలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. సువర్ణ, టీ.రవీందర్ రెడ్డి, డా,జె ప్రసన్నకుమారి,యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు బి.గోవింద్, రాజారావు, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, నాగేశ్వరరావు, మంగ, గోవిందు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్

- నాగం జయసుధసుధాకర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రము, చిల్పకుంట్ల గ్రామాలలో పిఎసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కోనుగోలు కేంద్రము, సోమ్లా తండాలో ఎఫ్పిఓ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కోనుగోలు కేంద్రాల నూతనకల్ పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దాన్యం కోనుగోలు కేంద్రము ద్వారా అధిక దరలకు అమ్ముకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో నూతనకల్ ఎమ్మార్వో శ్రీనివాస్ రావు, పిఎసిఎస్ సీఈవో సమ్మెటి వెంకన్న, ఎఫ్పిఓ సీఈఓ చంద్రశేఖర్, వజీర్, ఏఈఓభవ్య, నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణా నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ బత్తుల నాగమల్లు,బాణాల సుదర్శన్ రెడ్డి,పంతం వెంకన్న , బొల్క సైదులు యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు బంటు బద్రీ, మహేష్ రెడ్డి, చిత్తలూరి నారాయణ సోమ్లా తండా గ్రామ శాఖ అద్యక్షులు గుగులోతు రాజు నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు రమేష్, కార్తిక్, లింగేష్, ఉప్పుల లింగరాజు, మస్కాపురం ప్రవీణ్, ముల్కలపల్లి గణేష్, బొల్క సందీప్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలకు సిడిపిఓ సూచనలు

**తిరుమలగిరి, విశాల భారతి:** గురువారం రోజున పోషణపక్షంలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ 8వ వార్డు అనంతరం అంగన్వాడి కేంద్రంలో తల్లులకి తుంగతుర్తి సిడిపిఓ శ్రీజ మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గర్భిణిగా ఉన్న 280 రోజులు బిడ్డ పుట్టినంక,రెండు సంవత్సరాలు అంటే 720 రోజులు వరకు మొత్తం వెయ్యి రోజులు గురించి పాటించవలసిన జాగ్రత్తల గురించి,రక్తహీనత రాకుండా ఆకుకూరలు,పప్పులు చిరుధాన్యాల గురించి వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత,హ్యాండ్ వాష్ గురించి పూర్తిగా వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కందుకూరిమంగమ్మ గారు, ఏఎన్ఎం బేబీ, అంగన్వాడి టీచర్లు ధనమ్మ, వెంకటమ్మ, ఆశ వర్కర్ దసరమ్మ, అంగన్వాడి హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

cinema updates



## విజయ్ 1000 కోట్లు మిస్ చేసుకున్నాడా?

తమిళ స్టార్ హీరో విజయ్ త్వరలో పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన నటిస్తున్న చివరి సినిమా జననాయకన్, వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతోంది. 2026 సంక్రాంతికి ఈ సినిమా థియేటర్లకు రావడానికి రెడీ అవుతోంది. అయితే ఈ సినిమా పూర్తయిన వెంటనే విజయ్ రెగ్యులర్ రాజకీయాల్లో మరింత స్పీడ్ పెంచనున్నాడు.ఈ నేపథ్యంలో విజయ్ సినిమాల పరంగా తీసుకున్న నిర్ణయం ఫ్యాన్స్‌కి కొంత నిరాశను మిగిల్చింది. ముఖ్యంగా ఇటీవల అట్లీ అల్లు అర్జున్ ప్రాజెక్ట్‌కి సంబంధించి విడుదలైన వీడియో చూసిన ఫ్యాన్స్, అదే కథను మొదట విజయ్‌కి వినిపించారని.. కానీ ఆయన రాజకీయ బిజీషెడ్యూల్ వల్ల తిరస్కరించారని సోషల్ మీడియాలో చర్చిస్తున్నారు. అంతే కాకుండా లియో 2, GOAT 2, లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ (LCU) లోని మిగిలిన ప్రాజెక్ట్స్ .. ఇప్పుడు క్యాన్సిల్ చేసుకునే పరిస్థితి ఏర్పడింది. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. విజయ్ ఇటీవల GOAT సినిమాకు దాదాపు రూ.200 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లు ఇండస్ట్రీలో టాక్. జననాయకన్ చిత్రానికి కూడా దాదాపు అదే స్థాయిలో రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ లెక్కన చూస్తే ఆయన వదిలేసిన నాలుగు పెద్ద సినిమాల ద్వారా దాదాపు రూ.800 కోట్లు రెమ్యునరేషన్ వచ్చేవి. పైగా, ఇంకొన్ని సినిమాల కోసంగా కథలు తయారయ్యాయి. వేట్రిమారన్, కార్తిక్ సుబ్బరాజ్, మగిల్ తిరుమేని వంటి టాలెంటెడ్ దర్శకులు విజయ్ కోసం కథలు సిద్ధం చేశారు. ఇవన్నీ విజయ్ నెక్ట్స్ మూడు నుంచి ఐదేళ్లలో తీయవచ్చు అన్న అభిప్రాయంతో సిద్ధం చేశారు. విజయ్ మాత్రం పాలిటిక్స్‌లోకి అడుగుపెట్టేందుకు దృఢంగా నిర్ణయించుకున్నారు. ఫలితంగా, ఒక్కో సినిమా సగటు రెమ్యునరేషన్ 200 కోట్లు అయినా.. 5 సినిమాలకూ కలిపితే విజయ్ మిస్ చేసుకున్న మొత్తం ఆదాయం 1000 కోట్ల వరకు ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు లెక్క వేస్తున్నాయి. ఇది కేవలం రెమ్యునరేషన్ మాత్రమే. విజయ్ ఆ సినిమాల బాక్సాఫీస్ కలెక్షన్ల ద్వారా ఇంకెంత పేరు, మార్కెట్ పెరిగేదో అనే విధంగా కామెంట్స్ వస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇంకా ఐదేళ్లు నటించేవాడైతే విజయ్ తెలుగు, హిందీ, కన్నడ మార్కెట్లలోనూ తన స్థాయిని పెంచుకునేవాడు" అనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మిగతా స్టార్ హీరోలు ఒక్కో సంవత్సరం రెండు సినిమాలు చేస్తే విజయ్ అలాంటి స్థాయిలో మల్టీ లాంగ్వేజ్ మార్కెట్‌ను హిట్ చేయగలడని నమ్మకంగా చెబుతున్నారు. కానీ ఆయన రాజకీయ మార్గాన్ని ఎంచుకోవడం వల్ల, భారీ అవకాశాలను వదులుకున్నారన్నది ఫ్యాన్స్ మధ్య ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. మరి పాలిటిక్స్ లో విజయ్ కు ఎలాంటి గుర్తింపు అందుతుందో చూడాలి



## బాలీవుడ్ కి రాశీఖన్నా సలహాలు!

బాలీవుడ్ వరుస వైఫల్యాల నేపథ్యంలో చిత్ర పరిశ్రమకు స్టార్ హీరోలంతా సలహాలు జారీ చేస్తోన్న సంగతి తెలిసిందే. దర్శక, రచయితలు మూస ధోరణి వదిలి కొత్త పద్దతిలో సినిమాలు తీయాలంటూ ప్రత్యేకంగా తెలుగు పరిశ్రమను చూసి నేర్చుకోవాలంటూ సలహాలు వెళ్తున్నాయి. అమితాబచ్చన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్ హీరోలు ఇప్పటికే తమ అభిప్రాయాల్ని ఎంతో ఓపెన్ గా షేర్ చేసుకున్నారు. పాన్ ఇండియాలో మనం ఎందుకు వెనుకబడుతున్నాం? అన్నది విశ్లేషించుకుని ఆ మార్కెట్ ను అందుకోవడానికి సమిష్టిగా చేయాల్సింది చేద్దామంటూ కొంత మంది హీరోలు ముందుకొచ్చారు. కానీ ఈ ప్రపోజల్ విషయంలో ఏ దర్శక, నిర్మాత బాలీవుడ్ నుంచి స్పందించలేదు. మనకన్నా ఎవరు గొప్పగా సినిమాలు తీయగలరు? అన్న ధోరణిలోనే ఇంకా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ మారాలంటూ రాశీఖన్నా కూడా తోచిన సలహా ఇచ్చింది. ఈ మధ్య కాలంలో దక్షిణాది చిత్రాలు అనువాద రూపంలో అన్ని భాషల్లో అన్ లైన్ లో అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల ఆ సినిమాలు రీమేక్ చేసినా బాలీవుడ్ లో మంచి ఫలితాలు సాధించడం లేదు. ఈ విషయంలో బాలీవుడ్ చాలా మారాల్సిన అవసరం ఉంది. మూస ధోరణి వదిలి కథల విషయంలో మరింత లోతుగా విశ్లేషించగలగాలి. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్తదనం కోరుకుంటున్నారు. అలాంటి సినిమాల్లో స్టార్లు లేకపోయినా ఆదరిస్తున్నారు. ఓటీటీ లు కూడా కొత్త కాన్సెప్ట్ లతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయి. సినిమాల్ని మించి వినూత్నమైన కాన్సెప్ట్ ఓటీటీ కంటెంట్ అలరిస్తుంది. ఆ పోటీని ఎదుర్కొని థియేట్రికల్ మార్కెట్ లో నిలబడాలంటే? అంతకు మించిన వ్యూహంతో ముందు కెళ్లాల్సిన అవసరం అంతే ఉందని సూచించింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.